# నీరజా పెళ్ళి



## పెద్దింటి విజయలక్ష్మి

ఇష్టం లేకుండా, బలవంతం మీద, అద్దం ముందు కూర్చుని ముస్తా బౌతూంది నీరజ !

మనసుకి బాగా నచ్చిన చీర కట్టుకోలేదు, యిష్టం లేనిదేదో తీసి చుట్టుకుంది.

ఇష్టమైన ముత్యాలసెట్టు నలంకరించుకోలేదు. ఉబుసు పోకకొన్న మామూలు గొలుసు వేసుకుంది.

అందంగా, అకలమధ్య గుల బీలు పొందుపరచి, తల్లో ముడవలేదు ! పడుకుని లేచిన జుత్తుని పైపైన దువ్వుకుంది.

'మాచింగ్ గురించి మాట వరస కన్నా ఆలోచించలేదు. పని మనిషిలా కనబడకుండా, కాస్త శ్రద్ధ పడిందంతే ! ఆమె మనసంతా అసంతృప్తి, ఆక్రోశాంతో నిండి వుంది. సంఘ జీవులెంతో మంది వున్నా, బాధకి తానొక్కర్తే అన్నంత బాధ! అంతా యాంత్రికం ! ఈ యాంత్రిక యుగంలో తానూ ఓ యంత్రం !

ఇంతకీ, ఆరోజు ప్రత్యేకత ఏమంటె, తనని చూసుకోటానికి ఎవరో వస్తున్నారు!

మరైతే, ఆమెలో ఆ 'పులకింత' లేదెందుకో ! ఇదామెకు సారి, సారికి మనసులో బరువుని పెంపుతూ వస్తున్న, అలవాటైన పనైపోయింది. ఈ నాటకం ఒక్కసారా, రెండుసార్లా ! ఇది పదమూడో సారి! మొదటి రెండుసార్లు, తానూ అనుభవించిందా పులకింత! కానీ, ఆ తర్వాత నుంచి నైరాశ్యమే! పులకింతకు బదులు, ఒళ్ళంతా పురుగులు పాకినట్టుగా వుందిప్పుడు!

అందరి ముందూ కూర్చుని, కూర్చుని లేవటం ఆమెకు కావలసిందివ్వలేదుగాని, అవమానాన్నే మిగిల్చింది. వ్యక్తిత్వాన్ని చంపింది. మనసుని నలిపిపారేసింది. దుర్భర భారాన్ని పెంచింది! పళ్ళు బిగబెట్టి, పన్నెండుసార్లూ అలా కూర్చుని లేచింది. ఇక ఛస్తే ఆపని చేయనని పెద్దగా ఏడ్చింది.

కానీ, రావటానికైతే వస్తున్న సంబంధాలను, ప్రయత్నించకుండా వదిలేసుకోటానికి యిష్టంలేదు. నీరజ అమ్మా,నాన్నలకు! 'ఈ ఒక్కసారికే. యిక నిన్ను బాధ పెట్టము. ముసలి వాళ్ళని కాస్త జాలితలచు' అంటూ ఆమె కాళ్ళా, వేళ్ళా పడి, నెత్తీనోరూ బాదుకున్నారు. తలితండ్రుల ఆ పరిస్థితికి నీరజ కళ్ళు చెమర్చాయి. అందరి ఆడబడుచుల్లాగ, ఆ వయసులో పెళ్ళి కావాలన్న కోరిక తనకు వున్నట్టుగా, అందరి తలితండ్రుల్లా కూతురికి పెళ్ళిచేసి, కళ్ళారా చూసి ఆనందించాలని తన తలితండ్రులకుండటం కూడ సహజమేనని గ్రహించింది. అందుకే, ఆఖరి సారిగా వాళ్ళ దగ్గర ఒట్టువేయించుకుని, యీ ఒక్కసారికి తల వంచింది. తయారైంది.

సాయంత్రం ఐదింటికల్లా వస్తామన్న పెళ్ళివారు వచ్చేశారు ఠంచనుగా !

వివరాలన్నీ ముందే తెలుసుంటాయి గనుక, మాటాడ్డానికి పెళ్ళి కొడుకు, అతనితో యింకెవరో వస్తే చాలదు ! ఉహూం యింటిల్లిపాదీ, పెళ్ళికొచ్చినట్టు తరలి రావటమే ! 'ఇంట్లో ఓ బొచ్చు కుక్కని పెంచితే దాన్ని తెచ్చే వారేమో' అన్నట్టుగా వస్తారు, ఓ పదిమందికి తక్కువ లేకుండా ! చివరికి, ఆ బొచ్చు కుక్క ఆమోదం కూడ కావాలేమో !

కుదరక పోయినా, ఆ నాటి నుంచీ యిలా వచ్చి పోయే వారిని ఓ స్వీటూ, ఓ హాటూ, చెరొక కప్పుడు కాఫీతో మేపుతూనే వున్నారు- తన వాళ్ళు ! ఏం ఒరక్క పోయినా, అప్పులు మట్టుకు మిగులుతున్నాయి.

ఆడపిల పెళ్ళి చేసిన తర్వాత అప్పు మిగిలినా, అదొక సంతృప్తినైనా మిగిల్చేదేమో! కానీ, ఇప్పుడు అంతా శూన్యం'!

సాంప్రదాయమట, సాంప్రదాయం!

మనిషి వ్యక్తిత్వాన్ని లాగి పడేసి. అతన్ని

**అన్ని విధాలా బలహీన పరిచే యీ సాంప్రదాయం యిందు కింకా కొనసాగుతూందో అర్థం కాదు!**

'అమ్మాయిని చూట్టానికి వచ్చినప్పుడు. ప్రొద్దున భోజనం కూడ సరిగా చేయలేమో- వాళ్ళు పెట్టింది బాగా మెక్కేటందుకు కడుపులో బోల్డు ఖాళీ వుండాలి!' అనిపిస్తుంది నీరజకు.

రావటానికి ముందర, వాళ్ళింట్లోనో, లేదా ఏ హోటల్లోనో తిని, "మా కోసం శ్రమించి, మీరేమీ తయారుచేయ నవసరం లేదు మేము తినే వస్తున్నాము" అంటే ఎంత బావుణ్ణు! ఇదికూడ అనిపిస్తుంది నీరజకు.

కానీ. సాంప్రదాయ రద్దుకి ఏ యుగం రావాలో! నీరజకు యీ తతంగం అంతా యిష్టం లేకపోయినా, చేసేదేం లేక, వచ్చి పెళ్ళి వారి ముందు కూర్చుంది. ఆమె ముఖంలో కళకన్నా, పరిశీలిస్తే, అణగారి వున్న ఆత్మాభిమానం కనిపిస్తుంది!

అలావచ్చి కూర్చున్న క్షణం నుంచీ, తానొక షోకేసులో జీవంలేని బొమ్మలాగ, కసాయి వాడి ముందు కట్టిపడేసిన మేకలాగ తలచి మానసికంగా విలవిల్లాడి పోతుంది.

ఆడపిల్లగానే, ఎందుకీ దుర్భరస్థితి నెదుర్కోవాలి? పెళ్ళికొడుకుల్ని చూసే నిమిత్తం, తామే వాళ్ళింటి కెందుకు వెళ్ళకూడదు! కొన్నాళ్ళు తమకూ యీ మర్యాదల నందుకునే అవకాశం ఎందుకు

# నీరజ పెళ్ళి

రుచి చూపించ కూడదు? అవతలి వాళ్ళు ఏమైపోయినా సరే, ఆ ఆలోచన లేకుండా వేలకు వేలు కట్నాలు పుచ్చుకునే అవకాశం ఆడపిల్లని కన్నవాళ్ళకి కూడ కొన్నాళ్ళివ్వ కూడదా? అప్పుడు తెలిసి వస్తుంది, యిదెంతటి కఠిన శిక్షో అని! ఇలా, జరుగుతున్న నేటి సాంప్రదాయం తల్లక్రిందులైతేనే, యీ వ్యవస్థలో మార్పు రాగలదు! లేకుంటె యింతే యీ కష్టం వారికేనాటికీ తెలిసిరాదు. మార్పులేదు!

తిరుగుబాటు ధోరణిలో ఆలోచిస్తున్న నీరజకు, తండ్రి మాటలు వినిపించాయి.

"అమ్మాయిని ఏమన్నా, అడగాలను కుంటె అడగండి." ఆ మాటలు విన్న నీరజకు ఒళ్ళంతా కారం రాచినట్టుగా వుంది. తనకి పరీక్షలన్నీ అనవసర మని పించినా ఆ క్షణంలో ఆమె అబల! అవతలి వాళ్ళ అభిరుచికి తగినట్టు తల వంచాల్సిందే!

ఆ మాట కొస్తే తన కుండవా అభిరుచులు? పెళ్ళికొడుకుని తానూ ఎందుకు ప్రశ్నలు వేయకూడదు? తనని ప్రశ్నల వర్షంలో ముంచేత్తే, అతని బంధువర్గాన్ని తానూ ఎందుకు ప్రశ్నించ కూడదు.

ఉహూఁ, ఆ పని తాను చేయుటం అసభ్యాతి!

"నీ పేరేమిటమ్మా?" ముందుగా ప్రశ్నించి నావిడ పెళ్ళికొడుకు తల్లి.

"పేరు తెలియకుండానే యింత దూరం వచ్చిందా?" అని మనసులో యీసడించుకుని, "నీరజ" అంది ఏ భావమూ పలక్కుండా!

"సంగీతం వచ్చా?"

లేకుంటే, మాకు పనికిరాదన్నట్టుంది అతని తండ్రి ప్రశ్న!

"నేర్చుకో లేదు"

ఏమైతే తనకేం అన్నట్టు సూటిగా వుంది నీరజ సమాధానం.

"మీకు లలిత కళలంటె యిష్టమా?"

తన కుందో, లేదో. అన్నకు భార్యగా వచ్చే దానికి తప్పకుండా వుండితీరా లన్నట్టుగా వుంది అతని చెల్లెలి ప్రశ్న! కొద్దిగా పున్నప్పటికీ, నీరజకు బింకం వచ్చింది.

"లేదు" అంది ముక్కు విరిచినట్టుగా.

నీరజ సిగ్గుతో చచ్చిపోయి, వంచిన తల ఎత్తకుండా కూర్చోలేదు.

హాయిగా, అందర్నీ బాగా చూస్తూనే కూర్చుంది. పెళ్ళికొడుకు, తన స్నేహితునికి సైగ చేస్తున్నాడు, "నువ్వూ ఏదో అడుగు" అని.

నీరజకు, అతని చర్య యింకా ఒళ్ళు మండిపోయేలా చేసింది.

"చేసుకునేది నువ్వా? నీ స్నేహితుడా?" అని అడగాలనిపించింది. కానీ, ఆ స్నేహితుని అడగాలన్న కోరిక వున్నప్పటికీ, జంకువల్ల కాబోలు, "వద్దు" అన్నట్టు చెయ్యి వూపాడు.

అదీ గమనించింది నీరజ.

"బతికావు పో, లేకుంటే, యివ్వాళ నీ తిక్క కుదిర్చేదాన్ని" అనుకుంది మనసులో.

లేకుంటే, వాళ్ళ తరఫుగా, ఎందరొచ్చి, ఏదడిగినా, తాను అతివినయంగా సమాధానం యివ్వాలి. అప్పుడే మంచి. లేకుంటే, "మాకు మీ పిల్ల వద్దు" అని వెళ్ళిపోతారు. ఇక, తమకు మిగిలింది నిరాశలూ, నిట్టూర్పులూను.

తమూ ఓ యింటికి యిల్లాలై, తల్లై, హాయిగా, మనస్ఫూర్తిగా బ్రతకాలని ఏ యువతికి వుండదు? ఎన్నిసార్లని, ఎన్నాళ్ళని యీ పరీక్షలకు ఓరిమి వహించి, ? వూరుకుంటుంది?

ముట్టుకుంటే, భగ్గుమనేలా అయింది నీరజ.

ఇక, పెళ్ళికొడుకులుంగా




సైన్సులో సరదాలు

# పొమ్మని తోస్తే తిరిగివచ్చే డబ్బా

ఈ గారడీకి కావలసిన వస్తువులు :— 1. పెద్ద గుండ్రని ఖాళీ డబ్బా, 2. పొడుగుపాటి బలమైన రబ్బరు ముక్క. 3 దారం, 4 బరువైన ఇనుప ముక్క.

పెద్ద పాలపొడి డబ్బా గానీ, మరేదైనా గుండ్రని పెద్ద ఖాళీ డబ్బా గానీ — మూత ఉన్నది అవసరం ఈ డబ్బా మట్టులోనూ, మూతలోనూ మేకుతో మూడు నాలుగు అంగుళాలు ఎడంగా, రెండేసి చిల్లులు పొడవాలి. బలమైన రబ్బరు ముక్కను ఈ నాలుగు చిల్లులలో నుంచీ దూర్చి, బిగించి, ముడి వెయ్యాలి. డబ్బా లోపల, సరిగ్గా మధ్యలో రెండు రబ్బరు ముక్కలను దగ్గరగా లాగి అక్కడ ఒక బరువు కట్టాలి. పాత తాళం గానీ, మరి ఏదైనా ఇనుప వస్తువుగానీ ఇందుకు పనికి వస్తుంది.




ఇప్పుడు ఈ డబ్బాని నేలమీద పెట్టి, ఎదరకి తోస్తే దొర్లుకుంటూ కొంత దూరం వెళ్ళి, ఆగి, మళ్ళీ వెనక్కి దొర్లుకుంటూ బయలుదేరిన చోటికే వచ్చి ఆగుతుంది!

ముందుకి తోసినప్పుడు డబ్బా దొర్లుకుంటూ ముందుకి పోతూ ఉన్నప్పుడు లోపల కట్టిన బరువు ఉన్నచోటనే ఉండి, రబ్బరు తాళ్ళని మెలితిప్పుతుంది. మళ్ళీ మెలిక విడిపోయినప్పుడు వెనక్కి దొర్లుకుంటూ వస్తుంది.

లోపల ఉన్న రబ్బరు ముక్కలకి బరువు కట్టేవని తెలియని మీ స్నేహితులు ఈ గమ్మత్తు చూచి చాలా ఆశ్చర్యపడతారు

*డాక్టర్ మహీధర నళినీమోహన్*

---

వంతొచ్చింది. ఆయన ఆయనకు తోచిన అనుమానాలన్నీ ప్రశ్నలుగా కురిపించే హక్కుని మరీ మరీ పొందిన వ్యక్తి!

మొదలు పెట్టాడు,

"నీ గ్రూపేమిటి?"—చెప్పింది.

"నీ డేట్ ఆఫ్ బర్త్ ఏమిటి?" చెప్పింది.

"నీకు బాగా వండటం చేతనౌనా?"—చెప్పింది.

"ఇదీ ఓ ప్రశ్నే" అనుకుంది. "కాస్త మర్యాద యివ్వటం కూడ నేర్చుకోండి" అనాలనిపించింది. అయినా, అప్పటికి వూరుకుంది.

"నీకు కాలేజీలో బాయ్ ఫ్రెండ్స్ వున్నారా ?"

'ఈ ప్రశ్న దేనికో' అనిపించినా, 'లేరు' అంది ఓ నిముషం ఆలోచించి! ఆ తర్వాత, "మీకు గర్ల్ ఫ్రెండ్స్ వున్నారా ?" అని అడగాలని పించింది. కానీ అతని వంతు యింకా ముగియలేదని తెలిసి వూరుకుంది.

"నావెల్స్ చదవటంలో యింటరెస్ట్ వుందా ?" విసుగ్గా వుంది నీరజకు.

'ఫట్' మని కొడదామని పించింది. అయినా మనసులో, "శాంతి, శాంతి" అనుకుంది. "చదువుతాను" అంది ముక్తసరిగా.

"ఎలాంటివి ? సెక్సువా ? లవ్ స్టోరీసా ?"

నీరజ యిక వుండలేక పోయింది. ఇతనిలాంటి చచ్చు ప్రశ్నలు వేస్తుంటె, చుట్టూ వున్న వాళ్లంతా వూరుకున్నారేమిటి ? అని ఆశ్చర్యపోయింది.

కొద్దిగా ఆమె కన్నుల్లో నీళ్లు తిరిగాయి కూడ!

గమనించాడు పెళ్ళికొడుకు.

"మీరంత సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం లేదు. "ఇటీజ్ ఎ కామన్ థింగ్" అని సర్దబోయాడు. "నీ పిండా కూడు" అనుకుని భగ్గుమన్న మనసుతో లేచి నిలబడింది నీరజ.

"చూడండి మిస్టర్, కాలక్షేపానికి, సరదాకి మీకు కావాలంటె ఆడవాళ్ళు వేరే దొరుకుతారు. ముందు నన్ను పెళ్ళి చేసుకోవటం యిష్టమేనా ? లేదా ? అన్న దానికి జవాబివ్వండి. అదే యిక్కడ తేలాల్సిన విషయం, మీ అర్థం లేని ప్రశ్నలకు జవాబులు కావు" అని, కారిపోతున్న కన్నీటిని తుడిచేసుకుని, లోపలకు వెళ్ళిపోయింది నీరజ.

అనుకోని ఆ పరిణామానికి అందరూ శిలలైపోయారు.

పెళ్ళికొడుకు మొహం నల్లబడ్డది!

వాళ్ళ వాళ్ల మొహాలు కందాయి!

నీరజ తలితండ్రుల మొహాలు పాలిపోయాయి!

ఎలాగో తేరుకుని,

"అమ్మాయికి యివాళ కాస్త నలతగా వుంది. ఆ విసుగులో ఏదో అనేసింది. తప్పుగా భావించకండి క్షమించండి" అంటూ చేతులు నలుపుకుంటున్నాడు నీరజ తండ్రి!

తల్లి గాభరాగా నిలుచుండి పోయింది.

"మేము వెళ్ళి వుత్తరం వ్రాస్తామండి" అని వెళ్ళిపోయారు వచ్చిన వాళ్లు.

'ఏమి వ్రాస్తారో, ఎలా ఒప్పుకుంటారో, అంతా సర్వనాశనం చేసి పెట్టింది' అని, వయసొచ్చిన కూతుర్ని పైకి ఏమీ అనలేక లోలోపల అనుకున్నారు నీరజ తండ్రి. ప్రయాణంలో సగానికి పైగా దూరం వెళ్లిన తర్వాత, యింజన్ ఫెయిలై బండాగిపోయినంత నిస్పృహ వాళ్లలో ప్రవేశించింది. ఏమి చేయాలో వాళ్ల కర్థం కాని పరిస్థితిలో ఆ వుత్తరం వచ్చింది

"మీ అమ్మాయి మా అబ్బాయికి నచ్చింది. ముహూర్తాలు పెట్టించండి" అన్న శుభవార్త!

# నీరజ పెళ్ళి

ఇంటిల్లిపాదీ, ఆశ్చర్యానందాలలో మునిగి ఎంతో దూరం వెళ్ళిపోయారు!

ఆమ్మాయి అలా ప్రవర్తించినా, దేవుడు ముందరే ముడివేసి పెట్టాడు కాబట్టి, వాళ్ళని ఆ దేవుడే ఒప్పించాడు" అని పొంగిపోయింది నీరజ తల్లి.

నీరజ పెళ్ళి జరిగిపోయింది. ఆమె కూడ మరో గృహిణి ఐపోయింది.

మొదటి సారిగా, భర్తతో ఏకాంతంలో వున్నప్పుడు అంది నీరజ,

"ఆ రోజు చూపుల కొచ్చినప్పుడు మీకు అతి దురుసుగా సమాధానం చెప్పాను. అది అహంభావమని మీరు భావించారేమో గానీ, నాలో పేరుకుపోయిన బాధాతిశయమే అలా ప్రతిధ్వనించింది. నన్ను క్షమించండి. నేటికీ నాకు అతి ఆశ్చర్యకరమైన సంగతి, మీరు నన్ను చేసుకోటానికి అంగీకరించటం. ఓర్పు వీడి, అంత దురుసుగా అన్న నిమిషమే నేను నిర్ణయించుకున్నాను, 'తప్పిపోయిన సంబంధాల్లో యిదీ ఒకటి' అని. కానీ, మీరు మానవాతీతులు. నన్నే చేసుకున్నారు. నేటి నుంచీ నా దైవం మీరే" అంటూ క్షమాపణ కోరింది భర్తని.

అందు కతను,

"లేదు నీరజా, తప్పు నీదే కాదు; నాలో కూడ వుంది. ముందర తెలియలేదు కానీ, యింటి కొచ్చిన తర్వాత మీ యింట్లో జరిగిన దాని మీద చర్చ చేసుకున్నాము. మా మామయ్య ఒకాయన వున్నారు, ఆయన గొప్ప ఆదర్శవంతుడు. ఇలాంటి సనాతన సాంప్రదాయాలన్నీ నచ్చవు ఆయనకు. అందుకే, పెళ్ళిచూపులకు రమ్మని పిలిచినా రాలేదు. అప్పుడాయన ఓ 'పిచ్చివాడు'గా తోచాడు మాకు. కానీ, యిదంతా విన్న తర్వాత, ఆయన నీ పరంగా ఆలోచించి, అప్పటి నీ మనోస్థితి ఎలా వుంటుందో వివరించారు. తప్పు మాదే నని మమ్మల్నే నిందించాడు. ఆయన నోటి మాటలు వింటుంటేనే, మా అందరి మనసుల్లోనూ మార్పు రాసాగింది. నువ్వు చివరి సారిగా కన్నీళ్ళు తుడుచుకుంటూ, లోపలకు వెళ్ళిపోయిన దృశ్యమే నా కళ్ళ ముందు నిలచి పోయింది. నీ బాధ నా కర్థమైంది నీరజా! వెంటనే నేను చెప్పాను, నిన్నే చేసుకుంటానని. మా అమ్మ, నాన్నగారు కూడ ఏమీ అనలేదు.

నీరజా, మూడుముళ్ళూ వేసిన తర్వాత నీ మీద పొందాల్సిన హక్కుని నేను ముందుగా కోరినట్టు ప్రవర్తించానారోజు. పెళ్ళైన తృప్తి నిండిన మనసుతో యిచ్చే జవాబుకీ, యిటూ అటూ తేల్చకుండా విసిగించేవాడు యిచ్చే జవాబుకీ చాల తేడా వుంటుంది. ఆ మనోప్రవృత్తి అలా వుంటుంది గానీ, తప్పు నీది కాదు. నువ్వు కూడ నన్ను క్షమించాలి. మానసికంగా, ఓ అనుభూతిని పొందాలి గానీ, పెళ్ళిళ్ళ కట్టుకానుకలమీద, పనికిరాని సంప్రదాయాల మీద ఆధారపడకూడదని తెలుసుకున్నాను నీరజా!

"జరిగిందేదో జరిగిపోయింది. అయాం సారీ! రేపు మన పిల్లల కా ఫ్రీడం యిచ్చేద్దాంలే" అంటూ నీరజకు యింకా దగ్గరగా జరిగాడు నీరజా నాథుడు!

ముందు అతన్ని మరో రకంగా భావించిన నీరజ యిప్పుడు మనస్ఫూర్తిగా, అతనికి తనని తా నర్పించుకుంది!

## దోమలు కుట్టలేని దుస్తులు

దుర్భరమైన శీతోష్ణ పరిస్థితులు గల సైబీరియా, దూరప్రాచ్య ప్రాంతాలలో బైకాల్-అమూర్ రైల్వే నిర్మాణం సాగిస్తున్నవారికి మాస్కో జౌళి సంస్థ ప్రత్యేకరకం ప్రాయోగిక దుస్తులను సరఫరా చేసింది దోమలను దూరంగా పారద్రోలే పదార్థంతో రూపొందించిన ప్రత్యేకమైన నూలుతో యీ దుస్తులను తయారు చేశారు. ఈ కొత్త దుస్తులు దోమకాటు నిరోధానికి బాగా వుపకరించడంతో యిప్పుడీ దుస్తుల తయారీ భారీ ఎత్తున సాగుతూవుంది.

మరో సంస్థ అగ్ని నిరోధక ఊలు దుస్తులను తయారు చేసింది. ఇవి నిప్పులో వేసినప్పటికీ కాలవు. ఈ సంస్థ క్రిమి నిరోధక నూలును సైతం రూపొందించింది. వైద్య శాస్త్ర వేత్తలు యీ దుస్తులను ప్రశంసించారు.


ఫ్రెంచి భాష

పోస్టుద్వారా ఉచిత ట్యూషను. నాలుగు నెలల సర్టిఫికెట్ కోర్సు, ఇంటివద్ద ఇంగ్లీషు ద్వారా నేర్చుకోవచ్చు. వివరములకు అడ్మిషన్ ఫారముకు స్వంత అడ్రసు వ్రాసిన పోస్టు కవరు పంపవలెను.

Principal,
IMPERIAL INSTITUTES(A.P.W.)
Doriwalan, DELHI-110005.

యాకాన్
తెల్లచుండ్రు నివారిణి.
అన్నిషాపులలోదొరకును

మాన్‌ఫార్మా, విజయవాడ - 2.

WHEN NATURE FAILS
New మరింతఎత్తు, పొడుగు కాగలరు
Super (2అంగుళాల నుండి 8అం. వరకు పూర్తి)
Height (For Super Heightness)
పొడుగు పెరగడానికి ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX వాడండి. ఏ మార్పులు లేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people. 1 Phail (20 T. A. B. S.) Rs. 7.50 advance By M.O. 3 Phails(60Tabs) Rs. 15/- money order by advance.
M/S. VICTORIA COMMERCIAL COW,
Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)
Correspond in English (AMW/11/78)

సైకో - సెక్సో - థెరాపి
సంతానము లేనివారికి, గర్భనిరోధమునకు, సుఖ వ్యాధులు, బహిస్టు వ్యాధుల నివారణకు, వక్షోజ సౌందర్యం కొరకు, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం, అంగం చిన్నదైనచో, నరముల బలహీనత పోగొట్టి వీర్యవృద్ధికి, వృద్ధాప్యములో యవ్వనశక్తి పొందుటకు, ధాతుపుష్టికి, ఇంకా అనేక అంతరంగిక సమస్యల పరిష్కారమునకు సంప్రదించండి.
డా॥ వై.వి.యస్. మోహనరావు,
దుర్గగుడి టర్నింగ్, బ్రాహ్మణ వీధి,
విజయవాడ—520001.